నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 18 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 18, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12



వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్సీ కవిత

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

- ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఆలోచించవు
- చెప్పినవి చెప్పినట్లు చేసేది బీఆర్ఎస్సే..
- బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- నందిపేట్ మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత

-వివరాలు 12 లో..



## నేడు మంత్రి హరీశ్ రోడ్‌షో

మాక్లూర్, సాటాపూర్‌లో ఎన్నికల ప్రచారం

12 లో..

## రైతుబంధు కేసీఆర్ కావాల్నా.. రాబంధు కాంగ్రెస్ కావాల్నా..

- బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- మోపాల్‌లో ఎన్నికల ప్రచారం

-వివరాలు 8 లో..



మోపాల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**కాంగ్రెసోళ్లకు** ఎద్దు తెల్వదు.. ఎవుసం తెల్వదు.. ఏది వడితే అదే మాట్లాడుతుండ్రు. మూడు గంటల కరెంట్ ఇస్తారట. ఇప్పుడున్న మోటర్లను పీకి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాల్నట. కాంగ్రెసోళ్ల తెలివి ఏడిసినట్లుందని రైతులు మండిపడుతున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన మూడుగంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్ల వ్యాఖ్యలపై కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు. 'మునుపు కరెంట్ సక్కగ ఇయ్యకనే మమ్మల్ని ఆగం జేసిండ్రు. నోటికాడికొచ్చిన పంటల్ని ఎండవెట్టిండ్రు.. పొద్దుగాల్ల, పొద్దిక్కి తోట్లనే జాగారం జేపిచ్చినోళ్లు కాంగ్రెసోళ్లు. తెల్లందాక బాయిల కాడనే పడిగాపులు కాసిన దినాలు యాదికత్తనే భయమైతది. ఇప్పుడు మళ్ల మూడు గంటల కరెంట్ అని మమ్ముల్ని ముంచనికే అత్తుండ్రు. ఉన్న మోటర్లు పీకేసి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమండ్రు.. కరెంట్ సక్కగా ఇత్తమని చెప్పే సోయిలేదు గానీ పనికి రాని మాటలు చెబుతుండ్రని' అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను నమ్మేది లేదు.. కేసీఆర్ చేసిన మేలును మరిసేది లేదని కర్షకులు స్పష్టంగా చెబుతున్నారు. రైతులను నిండా ముంచిన కాంగ్రెస్‌కు ఓటేయబోమని, 24 గంటల ఉచిత కరెంట్‌ను పోగొట్టుకునేది లేదని పేర్కొంటున్నారు.

– నిజామాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



### కాంగ్రెసోళ్లకు ఎవుసం గురించి తెలుసా..?

**రేవంత్‌రెడ్డి** మూడు గంటల కరంట్ అంటుండు. 10హెచ్‌పీ మోటర్లు అంటుండు.. అసలు ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు ఏమన్న ఎరుకేనా? ఎన్ని ఎస్సుర్ల మోటర్ నడిస్తే ఎంత పొలం పారుతదో తెలుస్తదా? కాంగ్రెస్ హయాంల కరెంటు కోసం ఎంత గోసవడ్డం... గది మర్శిపోతమా..? ఎలచ్చన్లు రాంగనే మల్లా రేవంతం కథలు చెబుతుండు. మూడు గంటల కరంటు మస్తు అయితదని.. దస్ హెచ్‌పీ మోటర్ తోటి గంటకు ఎకరం పారుతదని అంటుండు. మరీ దస్ హెచ్‌పీ మోటర్లను ఎవ్వాళ్లు కొనిస్తరు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే ఆగమైతం. కేసీఆర్ గవర్నమెంట్‌లో రంది లేకుండా ఎవుసం జేసుకుంటున్నం.

-కుర్మ బీరప్ప, రైతు, పాత బాన్సువాడ

# రేవంతం నీ కథ సమాప్తం!

- మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్
- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలన్న కాంగ్రెస్ నేత
- రేవంత్‌రెడ్డిపై అన్నదాతల మండిపాటు
- సాగుకు మూడు గంటల కరెంట్ సరిపోతదా..
- ఎన్నడన్న ఎద్దు వట్టినవా.. ఎవుసం చేసినవా..?
- 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కే ఓటేస్తామంటున్న రైతులు

-వివరాలు 11లో..



టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై రైతుల ఆగ్రహం